ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

పెద్దపల్లి

జిల్లా వార్తలు

5★

శుక్రవారం 8 మార్చి 2024



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి 8లో

ఓసీపీ-3లో సమస్యలను పరిష్కరించండి 8లో

సుందిళ్ల వద్ద నిర్మించిన పార్వతి బ్యారేజీ (ఫైల్)



'సుందిళ్ల' భద్రమేనా?

● 2022లో వచ్చిన భారీ వరదలకు కుడి వైపు కట్టకు కోతలు ● గత ఏడాది వరదలకు మొత్తం గేట్లను తెరిచిన అధికారులు

● నేడు బ్యారేజీని పరిశీలించనున్న ఎన్డీఎస్ఏ బృందం

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా జిల్లాలోని సుందిళ్ల వద్ద గోదావరిపై నిర్మించిన పార్వతి బ్యారేజీని శుక్రవారం నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) బృందం సందర్శించనున్నది. గతేడాది అక్టోబరు 21న మేడిగడ్డ బ్యారేజీలోని ఏడోబ్లాకులో పిల్లర్ నంబర్ 19, 20, 21 కుంగిన విషయం తెలిసిందే. ఆ తర్వాత అన్నారం బ్యారేజీకి బుంగ పడిన విషయం తెలిసిందే. దీంతో కాళేశ్వరం ప్రాజెక్టు భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. దీనిపై రాజకీయంగా పెద్దఎత్తున దుమారం నడుస్తున్నది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 13న రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు పునరుద్ధరణ, మరమ్మతులకు గల అవకాశాలను అధ్యయనం చేసి సిఫారసులు చేయాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీని కోరింది. ఈ మేరకు నిపుణుల కమిటీ గురువారం మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలను క్షుణ్ణంగా అధ్యయనం చేసింది. రాత్రి రామగుండంలో బస చేసిన బృందం శుక్రవారం సుందిళ్ల బ్యారేజీకి చేరుకోనున్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా గోదావరి నదిపై గత ప్రభుత్వం సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ వద్ద మూడు బ్యారేజీలను నిర్మించి మేడిగడ్డ నుంచి అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మీదుగా పంప్ హౌస్‌ల ద్వారా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో ఎత్తిపోసే విధంగా నిర్మాణాలను చేపట్టారు. బ్యారేజీలు, పంప్‌హౌస్‌ల నిర్మాణాలను శరవే గంగా చేపట్టి 2020లోనే అందుబాటులోకి తెచ్చింది. గడిచిన నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టు నుంచి ఎల్లంపల్లిలో 163 టీఎంసీలు ఎత్తి పోశారు.

● నీట మునిగిన మోటార్లు..

జిల్లా పరిధిలో సుందిళ్ల వద్ద నిర్మించిన పార్వతి బ్యారేజీని 8.83 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించారు. ప్రస్తుతం 1.73 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. మేడిగడ్డ బ్యారేజీ మూడు పిల్లర్లు కుంగడం, అన్నారం బ్యారేజీకి బుంగలుపడిన నేపథ్యంలో నీటిని దిగువకు పంపించారు. అయితే సుందిళ్ల బ్యారేజీ పరిస్థితి ఏమిటని పరిశీలన చేయనున్నారు. 2022లో కురిసిన భారీ వర్షాల వల్ల బ్యారేజీకి దిగువన కుడి వైపునగల సరస్వతి పంప్‌హౌస్ నీట మునిగి మోటార్లు దెబ్బతిన్న విషయం తెలిసిందే. అప్పుడు ఎగువ నుంచి బ్యారేజీకి వచ్చిన వరద నీరు కుడి వైపు న గల కట్టపై నుంచి దిగువకు పంప్‌హౌస్ వైపునకు వెళ్లాయి.

ఆ సమయంలో కట్ట కోతకు గురై మట్టి అంతా బ్యారేజీ లోపలికి వెళ్లడం గమనార్హం. నిర్మాణంలో నాణ్యత లేని కారణంగానే కట్ట కోతకు గురైం దనే విమర్శలు వచ్చాయి. ఆ తర్వాత అధికారులు మరమ్మతులు చేశారు. గత ఏడాది కూడా భారీ వర్షాలు కురవడంతో 2022లో పంప్‌హౌస్ లు మునగడం, కట్ట కోతకు గురైన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకున్న అప్పటి నీటి పారుదల శాఖాధికారులు మూడు బ్యారేజీల గేట్లన్నీ తెరిచిపెట్టారు. మేడిగడ్డ పిల్లర్ల కింద ఉన్న ఇసుక కొట్టుకు పోవడంతో పిల్లర్లు కుంగాయని చెబుతున్నారు. మూడు బ్యారేజీలను ఇసుకపైనే నిర్మించడం వల్ల వాటి భవిష్యత్తు ఏమిటో తేల్చడానికే డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ అధికారులు అధ్యయనానికి వచ్చారు. సుందిళ్ల బ్యారేజీ భద్ర మేనా, కాదా అనే విషయం అధ్యయనంలో తేలనున్నది. ప్రధానంగా డ్యామ్ సేఫ్టీ అధికారులు ప్రధానంగా ప్రాజెక్టు డిజైన్ మొదలు క్వాలిటీ కంట్రోల్, నిర్వహణలాంటి 19 అంశాలపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి నాలుగు మాసాల్లో నివేదిక సమర్పించనున్నది. ఇప్పటివరకు బ్యారేజీ నుంచి ఎలాంటి సీపేజీ లేకపోవడంతో అధికారులు నీళ్లను దిగువకు వదిలిపెట్టలేదు. ఎన్డీఎస్ఏ బృందం పరిశీలించిన తర్వాత డ్యామ్‌లో ఉన్న నీటిని వదిలిపెట్టడమా, అలాగే ఉంచడమా అనే విషయమై బృందం తేల్చనున్నది.



2022లో వరదలు వచ్చినప్పుడు పార్వతి బ్యారేజీ కట్టకు పడిన గండి (ఫైల్)

సాగునీరు విడుదల చేయాలని రైతుల రాస్తారోకో



రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో హనుమా నాయక్

మంథని, మార్చి 7: ఎస్ఆర్ఎస్పీ కాలువ ద్వార సాగునీటి ప్రభుత్వం విడుదల చేసి తమ పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ రైతులు మంథని-పెద్దపల్లి ప్రధాన రహదారిపై గురువారం రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. మండలంలోని సూరయ్యపల్లి, కాకర్లపల్లి, ఖైదుపల్లి, గంగాపురి ముత్తారం మండలం రామకృష్ణాపూర్ గ్రామాలకు చెందిన రైతులు మంథనిలోని పాత పెట్రోల్‌పంపు చౌరస్తాలో ఆందోళనకు దిగారు. అధికారులు, ప్రభుత్వం రైతులను పట్టించుకొని పంటకు సాగునీరు ఇచ్చి పంటలను రక్షించాలని కోరారు. ఆర్డీవో హనుమా నాయక్ ధర్నా వద్దకు చేరుకొని రైతులతో మాట్లాడారు. ఈనెల 9వరకు రైతులకు సాగు నీరందిస్తామని హామీ ఇవ్వడంతో రెతులు ధర్నాను విరమించారు. మంథని సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ వెంకటకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు.

ఆర్డీవో కార్యాలయం ఎదుట బాధితుల ఆందోళన

మంథని, మార్చి 7: గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో భూములు, ఇళ్లు కోల్పోతున్న తమకు న్యాయం ప్రభుత్వం చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట మండలంలోని పుట్టపాక గ్రామస్తులు, రైతులు గురువారం నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయపరంగా ధరను కట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు తమకు నచ్చినట్టు వ్యవరిస్తుండడంతో పాటు గెజిట్ కూడా విడుదల చేశారన్నారు. ఆ గెజిట్‌లో సైతం తప్పులు దొర్లాయని వాటిలో రైతుల వివరాలు, భూముల వివరాలు సరిగా లేవన్నారు. రైతులతో ఆర్డీవో హనుమానాయక్ మాట్లాడుతూ.. గెజిట్ ప్రకారం నడుచుకోవాలని ఏదైనా ఇబ్బందులుంటే కోర్టులను ఆశ్రయించవచ్చని సూచించారు. అనంతరం రైతులు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పెగడ శ్రీనివాస్, రొడ్డ శ్రీనివాస్, మోతే నారాయణరెడ్డి, మల్లయ్య, మిట్ట రాజశేఖర్, కమలాకర్‌రెడ్డి, నగునూరి శ్రీనివాస్, నరిగే సదయ్య, రాజయ్య పాల్గొన్నారు.

ఇసుక లభ్యతపై నివేదిక సమర్పించాలి

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఇసుక రీచ్‌లలో ఉన్న ఇసుక లభ్యతపై కట్టు దిట్టమైన నివేదిక తయారు చేయాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లాస్థాయి ఇసుక సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 26 ఇసుక రీచ్‌లను మరోసారి మైనింగ్, రెవెన్యూ, భూగర్భ జలాలు, నీటి పారుదల శాఖ, టీఎస్ఎండీసీ శాఖలు సంయుక్తంగా పరిశీలించి, అందుబాటులో ఉన్న ఇసుకపై కట్టుదిట్టమైన నివేదిక తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో మైనింగ్ శాఖ ఎడి సాయినాథ్, అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా భ్రమరాంబ మల్లికార్జునస్వామి శోభాయాత్ర

ఓదెల, మార్చి 7: మండల కేంద్రంలో గురువారం భ్రమరాంబ శ్రీ మల్లికార్జునస్వామి నూతన వధూవరుల శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఒగ్గుడోలు కళాకారుల నృత్యాలు, బాణసంచా పేల్చుతూ గ్రామంలోని పలు వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. మంగళహారతులతో మహిళలంతా ఉత్సవమూర్తులను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో సదయ్య, దేవాలయ ధర్మకర్త మండలి సభ్యులు కనికిరెడ్డి సతీష్, బత్తుల రమేష్, మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్, రాపర్తి మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

కోరుకంటి చందర్‌ను పరామర్శించిన నాయకులు

కళ్యాణ్‌నగర్, మార్చి 7: బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను గురువారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ విప్ బాల్క సుమన్, మాజీ ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్యలు పరామర్శించారు. ఇటీవల చందర్ త్రండి మరణించడంతో వారు చందర్‌ను పరామర్శించి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

మహాశివరాత్రికి ముస్తాబైన ఆలయాలు



విద్యుత్ దీపాల అలంకరణలో రాగినేడు స్వయంభూ శ్రీనాగలింగేశ్వర ఆలయం



ఖనిలో ముస్తాబైన కోదండ రామాలయంలోని శివాలయం

పెద్దపల్లి కల్చరల్, మార్చి 7 : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని శివాలయంతో పాటు శాంతినగర్‌లోని సాయిబాబా దేవాలయం గురువారం విద్యుత్ కాంతులతో ఆలయాన్ని ముస్తాబు చేశారు. శుక్రవారం జరిగే మహాశివ రాత్రి జన జాగరణ సందర్భంగా భక్తులకు అన్ని రకాల సదుపాయాలతో ఆలయాలను తీర్చిదిద్దారు. రాత్రివేళ జాగరణ చేసుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ పూజారులు ధర్మకర్త మండలి సభ్యులు పేర్కొన్నారు.

పెద్దపల్లి రూరల్ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దకల్వల, ముత్తారం, గౌరెడ్డిపేట, పాలితం, రాగినేడు, కొత్తపల్లి గ్రామాల్లోని శివాలయాల్లో కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్‌లు ఉత్సవాలకు ఆలయాలను ముస్తాబు చేశారు. ఆలయాలు విద్యుత్‌దీపాలతో అలంకరించారు. శుక్రవారం ఉదయం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, హోమాలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

కాగా, మండలంలోని రాగినేడు స్వయంభూ నాగలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం శివ పార్వతుల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్, పెద్దపల్లి డీసీపీ చేతన హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట పెద్దపల్లి సీఐ కృష్ణ, కోలేటి శ్రీనివాస్‌తో ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

ధర్మారం : మహాశివరాత్రి పర్వదిన ఉత్సవాలకు మండలంలోని ఆలయాల్లో సర్వం సిద్ధం చేశారు. నందిమేడారం అమరేశ్వరస్వామి, రచ్చపల్లిలోని సాంబమూర్తి ఆలయాల్లో ఏర్పాట్లు పూర్తిచేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా నిర్వాహకులు ఆలయాల ఆవరణలో షామియాలు ఏర్పాటు చేశారు. ఆలయాల్లో తాగునీటి సౌకర్యం, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకున్నారు. ఈసారి ఆలయంలో భజన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. భక్తులు మొక్కులు చెల్లించుకోవడానికి ప్రత్యేక క్యూ లైన్‌లను ఏర్పాటుచేశారు.

సుల్తానాబాద్ : శివరాత్రిని పురస్కరించుకుని పట్టణంలోని శివాలయాలు ముస్తాబయ్యాయి. పాతబజార్ శివాలయంలో స్వామివారి కల్యాణోత్సవానికి ఏర్పాట్లుచేసినట్టు చైర్మన్ అల్లెంకి సత్యనారాయణ తెలిపారు. అలాగే పట్టణ శివారులోని గుడిమిట్టపల్లి శివాలయంలో కల్యాణంతోపాటు ఇతర ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు ఆకుల రాములు, సూరి తదితరులు తెలిపారు. శ్రీవేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలోని భవానిశంకరుల ఆలయాన్ని ముస్తాబు చేశారు.

రామగిరి : మండలంలోని కల్వచర్ల శ్రీఉమామహేశ్వర ఆలయం మహశివరాత్రి వేడుకకు ముస్తాబైంది. భక్తమండలి బృందం ఆధ్వర్యంలో ఆలయానికి రంగులు, మామిడి తొరణలను ఏర్పాటు చేశారు. గ్రామంలో ప్రధాన రహదారిలోని కమాన్‌ను ముస్తాబు చేశారు. గురువారం శివపార్వతుల ఉత్సవ మూర్తులను పల్లకిలో ఊరేగింపుగా గ్రామ ప్రధాన కూడలిలో ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. మాజీ సర్పంచ్ గంటవెంకటరమణరెడ్డి, భక్తమండలి సభ్యుల ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలు కొనసాగుతున్నాయి.

కోల్‌సిటీటౌన్ : మహాశివరాత్రికి గోదావరిఖనిలోని శివాలయాలు ముస్తాబయ్యాయి. శుక్రవారం మహాశివరాత్రి ఉత్సవాలు జరుగనున్న నేపథ్యంలో వారం రోజుల ముందు నుంచే ఆలయాలను ముస్తాబు చేస్తున్నారు. స్థానిక కోదండ రామాలయ శివాలయంలో శివరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో, సిబ్బంది ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల దర్శనానికి బారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. జనగామలోని త్రిలింగ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లుచేశారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సూచనల మేరకు నూతన ఆలయ కమిటీ ఏర్పాట్లు చేశారు. స్థానిక మార్కండేయకాలనీలోని మార్కండేయశివాలయం, పవర్‌హౌస్‌కాలనీలోని కాశీవిశ్వేశ్వారాలయం, భరద్వాజనగర్‌లోని పంచముఖ అంజనేయ స్వామి ఆలయంలో రామేశ్వరస్వామికి శివరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

కొనుగోళ్లతో కిటకిటలాడిన ఖని మార్కెట్

కళ్యాణ్‌నగర్, మార్చి 7: మహాశివరాత్రి సందర్భంగా గోదావరిఖని వ్యాపార కూడళ్లు కొనుగోళ్లతో కిటకిటలాడాయి. వివిధ గ్రామాల నుంచి గోగుపూలు, కందగడ్డ, మొక్కజొన్న కంకులు, సజ్జతో పాటు ఇతర పూజాసామాగ్రిని పెద్ద ఎత్తున తీసుకువచ్చి విక్రయాలు జరిపారు. శివునికి ప్రీతిపాత్రమైన కొనుగోళ్లకు మొగ్గు చూపారు. పండ్లు, పూజా సామగ్రి, పూలకు డిమాండ్ పెరిగింది.



కల్వచర్లలోని స్వాగత తోరణం



నందిమేడారంలో ముస్తాబైన అమరేశ్వరస్వామి ఆలయం

భూనిర్వాసితులకు పట్టాల పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్‌బాబు

మంథని, మార్చి 7: సింగరేణి రామగుండం-3 ఏరియాలోని ఓసీపీ-2 ఉపరితల గని విస్తరణలో భాగంగా సమీప గ్రామం అక్కపల్లిలో చేపట్టిన భూసేకరణకు సంబంధించి భూములు, ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు బిట్టుపల్లి గ్రామశివారులో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రంలో పట్టాలను మంత్రి శ్రీధర్‌బాబు గురువారం పంపిణీ చేశారు. ఆర్అండ్ఆర్ కాలనీలో చేపట్టిన నిర్మాణాలకు మంత్రి వర్చువల్ విధానంలో సచివాలయం నుంచి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో భాగంగా అక్కెపల్లికి చెందిన కొంతమందికి ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ చేశారు. రామగుండం -3 ఏరియాలోని రామగిరి సీఎస్‌సీవోఏలో మంథని ఆర్డీవో హనుమనాయక్ మిగతా భూనిర్వాసితులకు పట్టాల పంపిణీ చేశారు.



పట్టాను అందజేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

నకిలీ డాక్యుమెంట్లతో భూకబ్జా కేసులో
తహసీల్దార్ అరెస్టు
- పరారీలో మరికొందరు



తహసీల్దార్ చిల్ల శ్రీనివాస్‌ను జైలుకు తరలిస్తున్న సీఐ ప్రదీప్‌కుమార్

కరీంనగర్ క్రైం, మార్చి 7: నకిలీ ధ్రువపత్రం సృష్టించి, భూమి ఆక్రమించిన కేసులో గతంలో కొత్తపల్లి తహసీల్దార్, ప్రస్తుతం గజ్వేల్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న చిల్ల శ్రీనివాస్‌తో పాటు 12 మందిపై కొత్తపల్లి మండలం సీతారాంపూర్‌కు చెందిన బొంతల రఘు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తపల్లి పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. కొత్తపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తహసీల్దార్ చిల్ల శ్రీనివాస్, అతని బినామీ గోదావరిఖనికి చెందిన చంద సంతోష్, గతంలో కొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసిన, ప్రస్తుతం తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న పల్లె జీవన్‌లను గురువారం అరెస్టు చేసిన పోలీసులు కోర్టు ఆదేశాలతో రాత్రి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో మరో 9 మంది పరారీలో ఉన్నారు. కరీం నగర్ సీతారాంపూర్‌కు చెందిన బొంతల రఘు రాజు తాత ఐలయ్యకు ఉన్న ఆరెపల్లి, సీతారాంపూర్, రేకుర్తిలలోని ఆస్తులను రఘురాజు తండ్రికి, చిన్నాన్నకి 2012లో సమాన భాగాలుగా పంచి రిజిస్ట్రేషన్లు చేయించాడు. సీతా రాంపూర్, ఆరెపల్లిలో ఉన్న భూములు రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ప్రకారమే ఆన్‌లైన్‌లో నమోదు కాగా రేకుర్తికి చెందిన సర్వేనెంబర్ 29లోని 30 గుంటల భూమి మాత్రం రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ అయ్యి ఆన్‌లైన్‌లో చూపించడంలేదు. దీనిపై అప్పటి కొత్తపల్లి తహసీల్దార్ చిల్ల శ్రీనివాస్‌ను రఘురాజు సంప్రదించగా సమస్యను పరిష్కరించేందుకు లంచంగా ఆ భూమి నుంచి 3.25 గుంటల భూమిని తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించాలని డిమాండ్ చేశాడు. దీనికి బాధితుడు ఒప్పుకోలేదు. 2015లో బాధితుడి తాత ఐలయ్య చనిపోయాడు. దీంతో 2016లో ఐలయ్య అతని భార్య పేరట రిజిస్ట్రేషన్ చేసినట్లుగా నకిలీ డాకుమెంట్లు సృష్టించి, ధరణి ఆపరేటర్‌గా పనిచేస్తున్న అప్పటి వీఆర్ఏ అయిన పల్లె జీవన్ సహాయంతో, 2022 ఆగస్టులో బాధితుడి చినాన్నతో పాటు అతని నలుగురి మేనత్తల పేరిట ఒక్కొక్కరి పేరిట నాలుగున్నర గంటలు, ఎమ్మార్వో బినామీ అయిన గోదావరిఖని కళ్యాణ్‌నగర్‌కు చెందిన చందా సంతోష్ పేరిట 3.25 గుంటల భూమి మార్చాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో బాధితుడు రఘురాజు పేర్కొన్నాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టగా విచారణలో బాధితులు తెలిపిన వివరాలు నిజమేనని వెల్లడి కావటంతో 12 మంది చిల్ల శ్రీనివాస్, చంద సంతోష్, బొంతల రవి, బొంతల లావణ్య, ఉప్పుల కనకలక్ష్మి, దాడి రాధ, చుప్ప మంజుల, చిలువేరు స్వప్న, చిలువేరు మల్లేశం, పల్లె జీవన్, వినోద్, బుచ్చిరాజులపై ఐపీసీ 467, 468, 471, 409, 420, 120 బి రెడ్‌విత్ 34 సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసి కరీంనగర్ కోర్టులో హాజరుపరచగా, కేసును పూర్తిగా పరిశీలించిన మెజిస్ట్రేట్ నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించారు. కొత్తపల్లి పోలీసులు ముగ్గురు నిందితులను కరీంనగర్ జైలుకు తరలించారు.

మహా జన జాతర

- వేములవాడ రాజన్న క్షేత్రంలో మహా శివరాత్రి వేడుకలు ప్రారంభం
- పెద్ద సంఖ్యలో తరలివస్తున్న జనం
- భక్తులకు ఉచిత బస్సుల సౌకర్యం
- పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- ఏర్పాట్లను పర్యవేక్షించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, అధికారులు



పట్టువస్త్రాలు తీసుకొస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

వేములవాడ/వేములవాడ టౌన్, మార్చి 7: దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న వేములవాడ రాజరాజేశ్వర స్వామి దివ్యక్షేత్రంలో మహాశివరాత్రి వేడుకలు వైభవంగా ప్రారంభం అయ్యాయి. మూడు రోజులపాటు శివభక్తుల సందడిలో సాగే రాజన్న మహా జన జాతర మహోత్సవాలు గురువారం సాయంత్రం కన్నుల పండుగగా మొదలయ్యాయి. బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాజేశ్వర స్వామికి పట్టు వస్త్రాలను సమర్పించారు. గుడి మైదానంలో శివార్చన ప్రారంభించారు. తెలంగాణలో అతిపెద్ద శైవక్షేత్రంగా ఉన్నా వేములవాడ రాజరాజేశ్వర స్వామి క్షేత్రానికి తెలంగాణ, ఆంధ్రా, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్, రాష్ట్రాల్లోని వివిధ జిల్లాల నుంచి భక్తులు అశేషంగా తరలివస్తున్నారు. శుక్రవారం మహాశివరాత్రి శివుడి పర్వదినాన్ని రాజన్న క్షేత్రంలోనే జాగరణతో జరుపుకోవడానికి దాదాపు 2 లక్షల మంది తరలివస్తారని అంచనాలు వేసిన అధికారులు అందుకు తగిన ఏర్పాట్లు చేశారు. మూడు రోజుల పాటు జరిగే వేడుకల కోసం రూ.3 కోట్ల వరకు ఖర్చు చేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. దూర తీరాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు, ఏర్పాటు చేశారు. ఈ సారి ఉచిత పాస్‌లను రద్దు చేసి ప్రతి ఒక్కరూ రూ.300 చెల్లించి వీఐపీ దర్శనాల క్యూలైన్లో వెళ్లే విధంగా ఏర్పాట్లు చేశారు. భక్తుల కోసం నాలుగు లక్ష రాజన్న లడ్డు ప్రసాదాలను సిద్ధం చేశారు. 27 చోట్ల తాగునీటికి ఇబ్బంది లేకుండా చలి వేంద్రాలు, 7 చోట్ల రాజన్న జల ప్రసాదం, లక్ష మజ్జిగ ప్యాకెట్లు, శుద్ధ జల క్యాన్‌లు ఏర్పాటు చేశారు. మూడు రోజుల పాలు నిరంతరం భక్తులకు వైద్య సేవలు అందించడానికి శిబిరాలను ఏర్పాటు చేశారు. పారిశుధ్య నిర్వాహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తాత్కలిక స్నానపు గదులు, మరుగుదొడ్లు, మహిళలు బట్టలు మార్చుకోవడానికి గదులను అందుబాటులోకి తెచ్చారు.



పూలతో అలంకరించిన ఆలయం

రాజన్నకు కోడె మొక్కులు..

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా వేములవాడ రాజరాజేశ్వర స్వామికి ప్రత్యేకంగా కోడెమొక్కులను భక్తులు చెల్లించుకుంటున్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుండడంతో మూడు రోజుల పాటు అర్జిత సేవలు రద్దు చేసి నిరంతర దర్శనాలను కల్పించారు. గురువారం రాత్రి 7 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే పట్టు వస్త్రాలు, అలాగే తెలంగాణ ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాల సమర్పణ అనంతరం రాత్రి 9 గంటలకు నిశిపూజ భక్తులకు లఘు దర్శనం, కోడెమొక్కులను కొనసాగించారు. శుక్రవార మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా రాత్రి 12 నుంచి 3 గంటల వరకు పురజనులకు సర్వదర్శనం, 3.30 గంటల నుంచి 4 గంటలవరకు ఆలయ శుద్ధి, మంగళవాయిద్యాలు, 4 గంటల నుంచి 4.25 వరకు సుప్రభాతం, 4.25 నుంచి 6 గంటల వరకు ప్రాతకాల పూజ, అనువంశిక అర్చకుల దర్శనం కల్పించారు. సాయంత్రం 4 గంటలకు శివదీక్ష స్వాముల దర్శనానికి కల్పించారు.

మహాలింగార్చన..

మహాశివరాత్రి పర్వదినంలో మహాఘట్టమైన మహా లింగార్చన శుక్రవారం సాయంత్రం 6 గంటల నుంచి ప్రారంభిస్తారు. రాత్రి 11.35 నిముషాలకు లింగోద్భవ సమయంలో మహాన్యాస పూర్వక ఏకాదశరుద్రాభిషేక కార్యక్రమాలకు ఏర్పాట్లు చేశారు. శనివారం చివరి రోజు భక్తుల మొక్కుబడులు, అర్జిత సేవలు ప్రారంభం కానున్నాయి.

విద్యుత్ దీపాలతో అలంకరణ..

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంతో పాటు అనుబంధ దేవాలయాలు విద్యుత్ కాంతులతో దేదీప్యమానంగా మారాయి. ప్రధాన దేవాలయంలో తీరొక్క పూలలో అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్‌కు చేరుకోవడానికి ఆర్టీసీ అధికారులు 900 బస్సులను నడుపుతున్నారు. తిప్పాపూర్ బస్టాండ్ నుంచి ఆలయం వరకు 14 ఉచిత బస్సులను ప్రారంభించారు. భక్తులు వాహనాలు పార్కింగ్ చేసుకోవడానికి 8 చోట్ల స్థలాలు ఏర్పాటు చేశారు.

జాతరకు భారీ బందోబస్తు..

మహా శివరాత్రి జాతరలో ఏలాంటి సమస్యలు తలేత్తకుండా భక్తులు ప్రశాంత వాతావరణంలో దర్శనాలు చేసుకునే విధంగా భారీ పోలీస్ బందోబస్తు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. 1400 మంది పోలీస్ సిబ్బందితో పాటు అన్నీ ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. మహా శివరాత్రి జాతర ఏర్పాట్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్‌మహాజన్, దేవస్థానం ఈవో కృష్ణప్రసాద్‌లతో పాటు వివిధ శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్ ఏర్పాట్లు పరిశీలించి సూచనలు చేశారు.



మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సన్మానిస్తున్న ఆలయ సిబ్బంది

గ్యారంటీలను అమలు చేసే శక్తి ఇవ్వాలని వేడుకున్నాం
- మంత్రి పొన్నం ప్రభాకర్

వేములవాడ/వేములవాడ టౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీల అమలు జరిపే శక్తిని ఇవ్వాలని మహాశివరాత్రి సందర్భంగా శివుడిని వేడుకున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వేములవాడ మహాశివరాత్రి సందర్భంగా శ్రీస్వామి వారికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు. ప్రభుత్వాలు ఏవి వున్న, మేము అధికార పక్షంలో వున్న, ప్రతి పక్షంలో వున్న సర్వేజన సుఖినో భవంత్ అందరు సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని అన్నారు. స్వయంగా మహా శివరాత్రి జాతరకు ముఖ్యమంత్రి రావాల్సివుండేది, డిల్లీలో వున్న సమావేశాలతో రాలేకపోయారు. ఎన్నికల కోడు అమలులోకి రాకపోతే వారం రోజుల్లో వేములవాడను సందర్శించి శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుంటారని తెలిపారు. రాజన్న భక్తుడిగా వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి పాటుపడుతామని చెప్పారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కని విని ఎరగని రీతిలో మహాశివరాత్రి జాతర ఏర్పాట్లు చేశామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీ సభ్యులు సైతం సేవతో పని చేస్తున్నారని తెలిపారు.

భక్తులకు సేవ పూర్వ జన్మ సుకృతం



ఉచిత మినీ బస్సులను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, మార్చి 7 : భక్తులకు సేవ చేసే భాగ్యం రావడం పూర్వజన్మసుకృతమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అ న్నారు. వేములవాడ మహాశిరాత్రి జాతర సందర్భంగా గురువారం ఆర్టీసీ డిపోలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఉచిత మినీ బస్సులను ప్రారంభించారు. అనంతరం ఆలయ పరిసరాల్లోని క్యూలైన్‌లను, చలువ పందిళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మహాశివరాత్రి జాతరకు పేద, నిరుపేద భక్తులు ఎక్కువ సంఖ్యలో వస్తారన్నారు. మహాదేవుని దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం దేవదాయశాఖ ఆధ్వర్యంలో సౌకర్యాలను కల్పించినట్లు చెప్పారు. తిప్పాపూర్ ఆర్టీసీ బస్టాండ్ నుంచి రాజన్న ఆలయ పార్కింగ్ స్థలం వరకు 14 ఉచిత మినీ బస్సు లను ప్రయాణికుల కోసం అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఉచిత బస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

● **భక్తులకు ఉచిత అల్పాహారం**

మహాశివరాత్రికి వచ్చే భక్తులకు రాజరాజేశ్వరస్వామి ఆలయం ఆధ్వర్యంలో ఉచిత అల్పాహార సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. రాజన్న ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు ఖాళీ కడుపుతో ఉండకూడదని అల్పాహారం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, రాజన్న ఆలయ ఈవో కృష్ణప్రసాద్, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, డిపో మేనేజర్ మురళీకృష్ణ ఉన్నారు.

రాజన్నను దర్శించుకున్న దేవదాయశాఖ కమిషనర్

వేములవాడ టౌన్, మార్చి 7: వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారిని దేవదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్ గురువారం దర్శించుకున్నారు. మహాశివరాత్రి జాతరను పురస్కరించుకుని ఆలయానికి వీచ్చేసిన ఆయనకు ఆలయాధికారులు స్వాగతం పలి కారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. శ్రీస్వామి వారి అద్దాల మండపంలో కమిషనర్‌కు అర్చకులు ఆశీర్వచనం గావించగా ఆలయ ఈవో కృష్ణప్రసాద్ శాలువతో సన్మానించి రాజన్న ప్రసాదాన్ని అందజేశారు.

అడవి జంతువు మృతికి కారణమైన వ్యక్తి అరెస్టు

రాయికల్, ఫిబ్రవరి 7: మండలంలోని రాజనగర్ గ్రామానికి చెందిన రాజన్న అనే వ్యక్తిని అటవీ శాఖ అధికారులు గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. తన వ్యవసాయ పొలం చుట్టూ కరెంట్ తీగలు అమర్చగా ఈ నెల 5న అడవి జంతువు సాంబారు మృతి చెందింది. దీంతో రాజన్నపై అటవీ శాఖ అధికారులు అటవీ సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్‌కు తరలించారు.

రోడ్డు ప్రమాదం కేసులో ఒకరికి ఏడాది జైలు శిక్ష

సిరిసిల్ల క్రైం, మార్చి 7: రోడ్డు ప్రమాదం కేసులో ఎల్లారెడ్డిపేటకు చెందిన భూక్య శ్రీనివాస్‌కు ఏడాది జైలు శిక్షతోపాటు రూ. 3వేల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ గురువారం తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ వివరాల ప్రకారం... 12 జూన్ 2018న ఎల్లారెడ్డిపేటకు చెందిన మాలోతు తుకారాం తన స్నేహితుడితో కలిసి కారులో సిద్దిపేటకు వెళ్లాడు. తిరిగి వస్తుండగా ముస్తాబాద్ మండలంలోని బద్దనకల్ వద్ద కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో తుకారాం తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటనపై కారు నడిపిన శ్రీనివాస్‌పై కేసునమోదు చేసి కోర్టులో చార్జి షీట్ దాఖలు చేశారు. కోర్టు మానిటరింగ్ ఎస్‌ఐ శ్రావణ్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ దేవేందర్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా పీపీ సందీప్ వాధించారు. కేసు పూర్వపరాలను పరిశీలించిన న్యాయమూర్తి డ్రైవర్‌పై నేరం రుజువు కావడంతో ఏడాది జైలు శిక్షతోపాటు రూ. 3వేల జరిమానా విధించారని ముస్తాబాద్ ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు.

చంపుతామని బెదిరించిన ముగ్గురికి...

సిరిసిల్ల క్రైం, మార్చి 7: సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్‌లో ఉంటున్న దూడం సరస్వతి ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి చంపుతామని బెదిరించిన చిట్యాల మధు, నాయిని శంకర్, దుబ్బ నీరజకు ఏడాది జైలు శిక్షతోపాటు ఒక్కొక్కరికి రూ.10వేల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ గురువారం తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ వివరాల ప్రకారం... 28 జనవరి 2015న శాంతినగర్‌లోని దూడం సరస్వతి ఇంట్లోకి ముగ్గురు వ్యక్తులు ప్రవేశించారు. రూ. 25లక్షలకు ఆమె భర్త ఇల్లు అమ్మాడని, మిగతా రూ. 5 లక్షలు తీసుకొని వెళ్లిపోవాలని తీవ్రంగా దూషించి చంపుతామని బెదిరించారు. బాధితురాలి ఫిర్యాదుతో అప్పటి ఎస్‌ఐ చీనా నాయక్ కేసు నమోదు చేశారు. ఈ కేసులో చార్జి షీట్ దాఖలు చేయగా పీపీ చెలుముల సందీప్‌కుమార్ వాదించారు. కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి ప్రవీణ్ ముగ్గురు నిందితులకు ఏడాది జైలు శిక్షతోపాటు ఒక్కొక్కరికి రూ. 10వేల జరిమానా విధించారని టౌన్ సీఐ రఘుపతి తెలిపారు.

ఆర్టీసీ గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్‌లో
కరీంనగర్ రీజియన్‌కు ప్రథమ స్థానం



పురస్కారం అందుకుంటున్న ఆర్టీసీ అధికారులు

భగత్‌నగర్, మార్చి 7: తెలంగాణరాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో దసరా, బతుకమ్మ పండుగలకు నిర్వహించిన గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్‌లో కరీంనగర్ రీజియన్‌కు ప్రథమ స్థానం లభించింది. రెండె స్థానంలో మహబూబ్‌నగర్, మూడో స్థానంలో నిజామాబాద్ నిలిచాయి. గురువారం హైదరాబాద్‌లోని ఆర్టీసీకళాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చేతుల మీదుగా కరీంనగర్ రీజినల్ మేనేజర్ ఎస్ సుచరిత సన్మానంతో పాటు, ట్రోఫి, లక్ష రూపాయల పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఆర్ఎం సుచరితమాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్ల సమష్టి కృషితోనే అవార్డు దక్కిందన్నారు. రానున్న కాలంలో మరింత ఉత్సాహంతో పనిచేసి సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కరీంనగర్ జోన్ వినోద్‌కుమార్, డిప్యూటి రీజినల్ మేనేజర్ సత్యనారాయణ, పర్సనల్ ఆఫీసర్ చంద్రయ్య, అకౌంట్స్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, డిపో మేనేజర్లు మల్లేశం, మల్లయ్య, మనోహర్, వేదవతి, నర్సప్ప, నాగభూషణం, అర్పిత, తదితరులు పాల్గొన్నారు.

ఏసియన్ అథ్లెటిక్స్ సెలక్షన్ ట్రయల్స్‌కు ఉమ్మడి జిల్లా క్రీడాకారులు

కరీంనగర్‌స్పోర్ట్స్, మార్చి 7: ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో ఈనెల 8,9,10 తేదీల్లో జరుగనున్న 22వ అండర్-20 జూనియర్ ఏసియన్ అథ్లెటిక్స్ సెలక్షన్ ట్రయల్స్‌కు ఉమ్మడి జిల్లా క్రీడాకారులు ఎంపికయ్యారు. జిల్లాకు చెందిన ఎం.వినయ్ 1500 మీటర్లు, 3000 మీటర్ల స్టిపల్ చేస్, పి.విష్ణువర్ధన్ 10వేల మీటర్ల రేస్ వాక్‌లో గత సంవత్సరం జాతీయ అథ్లెటిక్ పోటీల్లో ప్రతిభ చాటిన కారణంగా ఈ పోటీలకు అర్హత సాధించారని జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కడారి రవి తెలిపారు. ఈ పోటీల్లో కనబరిచే ప్రతిభ ఆధారంగా దుబాయ్‌లో ఏప్రిల్ 24 నుంచి 27వరకు జరుగబోయే జూనియర్ ఏసియషన్ అండర్-20 చాంపియన్ పోటీలకు అర్హత సాధిస్తారని పేర్కొన్నారు. ఈ క్రీడాకారులను కోచ్ వరుణ్‌ను డీవైఎస్‌వో శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

ఒకరికి తీవ్రగాయాలు

మానకొండూర్, మార్చి 7: మండలంలోని పచ్చునూర్ గ్రామంలో ఆర్టీసీ బస్సు కిందపడడంతో ఓ ప్రయాణికుడికి తీవ్రగాయాలయ్యాయి. మండలంలోని పచ్చునూర్ గ్రామానికి చెందిన అంకం చంద్రయ్య అనే చేనేత కార్మికుడు గురువారం వ్యక్తిగత పని నిమిత్తం కరీంనగర్‌కు వెళ్లి ఇంటికి ఆర్టీసీ బస్సులో తిరిగి వస్తున్నాడు. గ్రామంలోని యాదవనగర్ బస్టాండ్ వద్ద బస్సు దిగే క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడి కిందపడిపోయాడు. అతడి కాలుపై నుంచి బస్సు టైరు ఎక్కడంతో కాలు నుజ్జునుజ్జయింది. 108లో కరీంనగర్‌కు తరలించారు.

రూ.7,550 పలికిన పత్తి ధర

జమ్మికుంట, మార్చి 7: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర 7, 550 రూపాయలు పలికింది. గురువారం మార్కెట్ యార్డుకు 51మంది రైతులు 773క్వింటాళ్ల విడి పత్తి విక్రయానికి తీసుకు వచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం పాట ద్వారా గరిష్ఠ ధర 7,550, కనిష్ఠ ధర 6,500 రూపాయలు చెల్లించారు. శుక్రవారం నుంచి మూడు రోజులు సెలువుగా అధికారులు తెలిపారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో బంగారం చోరీ

కరీంనగర్ క్రైం, మార్చి 7: కరీంనగర్ బస్టాండ్‌లో ఒక మహిళా ప్రయాణికురాలి హాండ్ బ్యాగ్‌లో నుంచి పద్దెనిమిదిన్నర తులాల బంగారం చోరీ అయింది. ఈ మేరకు బాధితురాలు ఒకటో టౌణాలో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. సైదాపూర్ మండలం ఆకునూర్ ఘనపురంకు చెందిన మెల్లం కొమురమ్మ అనే మహిళ మూడు రోజుల కిందట తన కొడుకు వద్దకు గోదావరిఖని సెంటనరీ కాలనీకి వెళ్లింది. తిరిగి స్వగ్రామం అకునూర్ ఘనపురంకు వెళ్లేందుకు గురువారం ఉదయం 9:30 గంటలకు మంథనిడిపో బస్సులో కరీంనగర్‌కు చేరుకుంది. ఆ తరువాత కరీంనగర్ బస్టాండ్‌లో హుస్నాబాద్ బస్సు ఎక్కుతున్న సమయంతో రద్దీగా ఉండి కొందరు నెట్టే ప్రయత్నం చేశారు. తీరా బస్సులోకి వెళ్లిన కొమురమ్మ తన బ్యాగ్ జిప్ తెరచి ఉండడాన్ని గమనించింది. లోపల మరొక చిన్న బ్యాగ్‌లో భద్రపరిచిన బంగారు ఆభరణాల కోసం వెదికింది. ఆ బ్యాగ్ కనపడలేదు. దీంతో రోదిస్తూ పోలీసుల వద్దకు చేరింది. బస్సులో వచ్చే సమయంలో లేదా కరీంనగర్ బస్టాండ్‌లో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు తన పద్దెనిమిదిన్నర తులాల బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగ్‌ను చోరీ చేశారని బాధితురాలు తెలిపింది.

వడదెబ్బతో రైతు కూలీ మృతి

వీణవంక, మార్చి 7: కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన నేరుకుంట్ల పర్శరాం (45) అనే వ్యక్తి వడదెబ్బతో గురువారం మృతి చెందాడు. మధ్యాహ్నా పర్శరాం వరి పంటకు ఎరువు చల్లుతున్నాడు. ఎండవేడిమికి ఒక్కసారిగా కుప్పకూలాడు. అక్కడ ఉన్న వారు 108కి సమాచారం అందించారు. సిబ్బంది పరిశీలించగా అప్పటికే మృతి చెందాడు

వైభవంగా దుబ్బరాజన్న కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

సారంగాపూర్, మార్చి 7: జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన దుబ్బ రాజన్న ఆలయ జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం స్వామి వారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ముందుగా ఉత్సవమూర్తుల ఎదుర్కోళ్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అత్యంత సుందరంగా రంగురంగుల పూలతో అలంకరించిన కల్యాణ వేదికపైకి స్వామి వారి ఉత్సవమూర్తులను ఆసీనులుగావించారు. ఈ సందర్భంగా అర్చకులు రామోజుల చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో దుబ్బ రాజరాజేశ్వరస్వామి కల్యాణాన్ని జరిపించారు. ప్రభుత్వం తరపున స్వామి వారికి ఆర్డీవో మధుసూదన్ దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. స్వామి వార్ల కల్యాణాన్ని వీక్షించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో ఆలయ ఈవో అదూలరి అనూష, తహసీల్దార్ రమేష్, ఆలయ ఫౌండర్ పొరండ్ల శంకరయ్య, ఆలయ ధర్మకర్తలు కొండ్ర రాంచందర్‌రెడ్డి, వాసం శ్రీనివాస్, పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

● ధర్మారం, మార్చి 7: మండలంలోని నందిమేడారం హైస్కూల్ లో పదో తరగతి విద్యార్థులకు గురువారం భారత్ జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జాడీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరీ క్షప్యాడ్, పెన్నులు, పెన్సిల్, స్కేల్‌లను అందజేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా నందిమేడారం హెచ్ఎం కె. వసంతను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అత్తె రాజారాం, ఉపాధ్యాయులు రాజ్‌కుమార్, దేవరాజ్, కరుణాకర్, శ్రీనివాస్, రజిత, అర్పిత, వసంత, జమున, రాజ్యలక్ష్మి, శ్రీకళ తదితరులు పాల్గొన్నారు.

● కోల్‌సిటీటౌన్, మార్చి 7: గోదావరిఖని చంద్రశేఖ ర్ నగర్‌లోని గుడ్ మార్నింగ్ హైస్కూల్‌లో గురువారం నిర్వహించిన స్పార్క్ సైన్స్ ఫేర్ ఆకట్టుకుంది. ఈ సైన్స్ ఫేర్‌ను 37వ డివిజన్ కార్పొరేటర్ పెంట రాజేష్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కంది రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అదర్‌సండె సమ్మారావు, ట్రస్మా జిల్లా గౌరవ అధ్యక్షులు పి.అంజారెడ్డి, ప్రధానకార్యదర్శి కొత్త శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సిహెచ్ తిరుపతిరెడ్డి, డైరెక్టర్ సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● సుల్తానాబాద్, మార్చి 7: సుల్తానాబాద్ పట్టణంలోని ప్రసిద్ధి చేందిన శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌గా ప్రముఖ రైస్ మిల్లర్ పల్లా మురళీధర్‌ను నియిమించారు. ఈ మేరకు దేవాదాయ శాఖ వరంగల్ డిప్యూటీ కమీషనర్ టి శ్రీకాంత్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. పాత బజార్‌లోని శివాలయం కమిటీ ఛైర్మన్‌గా అల్లెంకి సత్యనారాయణను, పెరికెగిద్దె అంజనేయ స్వామి ఆలయ ఛైర్మన్ ఆకుల రామేశ్వర్‌రెడ్డి, పూసాల శంభు లింగేశ్వర ఆలయ ఛైర్మన్‌గా వేగోలం శంకర్‌లు నియమితులయ్యారు. అలాగే ఆయా ఆలయాల మెంబర్లను కూడా నియమించారు.

● పెద్దపల్లి రూరల్, మార్చి 7 : మండలంలోని అందుగులపల్లి గ్రామానికి చెందిన పెంజర్ల రాయమల్లమ్మ గత కోన్ని నెలల క్రితం విద్యుధాఘంతో మృతిచెందింది. విద్యుదాఘాతంతో మృతిచెందిన రాయమల్లమ్మ కుటుంబానికి విద్యుత్ శాఖ తరపున రూ.5లక్షలు మంజూరు కాగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు మృతురాలి కూతురు పెంజర్ల సరోజనకు చెక్కును అందించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు ఎండి గౌస్, బొక్కల సంతోష్, అరె కుమార్, అరె రవి, అప్పాల హరీష్, సిద్ధ గట్టయ్య, ఇట్యాల సతీష్, పుల్లూరి స్వామి కుటుంబ సభ్యులు పెంజర్ల పర్వతాలు, పెంజర్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

● సుల్తానాబాద్, మార్చి 7 : ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులే ప్రజలకు అవగాహన కల్పించాలని ఉమ్మడి జిల్లా నెహ్రూ యువకేంద్ర కోఆర్డినేటర్ ఎం వెంకటరాం బాబు అన్నారు. నెహ్రూ యువకేంద్రం, సంఘీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్‌లోని శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థులకు ఓటుపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వెంకటరాంబాబు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘీ యూత్ క్లబ్ బాధ్యులు పోలా స ప్రదీప్‌కుమార్, సిలివేరి మహేందర్‌లు, శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాల బండారి కమలాకర్, కుర్న శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

● పెద్దపల్లి రూరల్, మార్చి 7 : మండలంలోని ప్రతి గ్రామంలొ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పెద్దపల్లి ఎంపీవో సుదర్శన్ అన్నారు. గురువారం మండలంలోని అప్పన్నపేట గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను ఎంపీవో సుదర్శన్ పరిశీలించారు. వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఉన్నారు.

● ఓదెల, మార్చి 7 : గత ప్రభుత్వం అర్ధరాత్రి తీసుకువచ్చిన 317 జీవో నల్ల చట్టాన్ని రద్దు చేయాలని ఉపాధ్యాయులు గురువారం పొత్కపల్లిలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావుకు వినతిపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో పొత్కపల్లి ఉపాధ్యాయులు అమృత కిషోర్ కుమార్, శ్రీనివాస్, జైపాల్‌రెడ్డి, రఘుపతి, రామకృష్ణ, సదానందం తదితరులు పాల్గొన్నారు.

● కాల్వశ్రీరాంపూర్, మార్చి 7: మండలంలోని కిష్టంపేట గ్రామంలో మావోయిస్టు నేత కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ తల్లి వీరమ్మను గురువారం సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి కలిశారు. వృద్ధాప్యంలో ఉన్న వీరమ్మతో పాటు కలిసి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాజిరెడ్డి జన జీవన స్రవంతిలో కలిస్తే ప్రభుత్వం ద్వారా సహాయం అందిస్తుందని, రాజిరెడ్డి వనంవీడి జనంలోకి రావాలని సీఐ సూచించారు. వెంట ఎస్ఐ ఓంకార్ ఉన్నారు.

● య్తెటింక్లయిన్‌కాలనీ, మార్చి 7: ఆత్మహత్య చేసుకునేందుకు గోదావరినదిలో మహిళ దూకింది. అయితే ఓ యువకుడి అప్రమత్తతతో సదరు మహిళ ప్రాణాలతో బయపడింది. మంచిర్యాలకు చెందిన పుష్పలత అనే గృహిణి గురువారం బ్రిడ్జి మీద నుంచి గోదావరి నదిలో దూకింది. అటుగా వెళుతున్న సాగర్‌ల అనే యువకుడు అప్రమత్తతో వ్యవహరించి సమీపంలోని తాడును సదర మహిళ దూకిన ప్రాంతానికి విసిరాడు. మహిళ తాడును పట్టుకోగా బోట్ల సాయంతో జాలర్లు ఆమెను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు.

● య్తెటింక్లయిన్‌కాలనీ, మార్చి 7: ఎన్టీపీసీలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన ఎలకటూరి మానస అనే మహిళ జీవితంపై విరక్తి చెంది ఆత్మహ్యా చేసుకోవడానికి గోదావరి బ్రిడ్జి మీదకు వచ్చింది. ఆమెను బ్లూ కోల్ట్స్ సిబ్బంది వెంకటస్వామి, పూర్ణచందర్ కాపాడారు. ఆమె బంధువైన ఇందారంలోని కాసనిపల్లెకు చెందిన భరత్ అనే వ్యక్తికి అప్పగించారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం


అదనపు కలెక్టర్‌ను సన్మానిస్తున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్


మాట్లాడుతున్న సేవా అధ్యక్షురాలు లక్ష్మీశ్రీనివాస్

పెద్దపల్లి కల్చరల్, మార్చి 7 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, అప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం ఆయన సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, పెద్దపల్లి మున్సిపల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడు సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం మహిళా ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులను కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, పెద్దపల్లి మున్సిపల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్‌ఖాన్, జడ్పీ వైస్‌ఛైర్‌పర్సన్ రేణుక, జూలపల్లి ఎంపీపీ రమ, ఎలిగేడు ఎంపీపీ స్రవంతి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ్‌నగర్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గురువారం గోదావరిఖనిలో ఘనంగా నిర్వహించారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సింగరేణి సేవా సమితి భవన్‌లో నిర్వహించిన వేడుకలకు ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు లక్ష్మీశ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. మహిళలు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఏఐటీయూసీ నాయకులు ఆరెల్లి పోషం, పర్సనల్ ఏజీఎం లక్ష్మీనారాయణ, లేడీస్ క్లబ్ సెక్రటరీ చిలుక లక్ష్మి, సీనియర్ పీఓ బంగారు సారంగపాణి, సూపర్‌వైజర్ రమేష్, కో ఆర్డినేటర్ తిరుపతి పాల్గొన్నారు.

కాగా, గోదావరిఖని లక్ష్మీనగర్‌లోని కేడీసీసీ బ్యాంకులో మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. మేనేజర్ సుద్దాల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కీర్తన, లాస్య, రవళి, రమాదేవి, మహేశ్వరి, విజయలక్ష్మి, మోహన్‌రావు, సురేష్ పాల్గొన్నారు.

మంథని : స్థానిక ఆర్డీవో ఆఫీసులో ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. మహిళా ఉద్యోగులతో ఆర్డీవో హనుమా నాయక్, డీఏవోలు కేక్ కట్ చేపించి అనంతరం సత్కరించారు. డీఏవో తూము రవీందర్, నాయబ్ తహసీల్దార్ మానస, జూనియర్ మరియు రికార్డు అసిస్టెంట్లు శారద, స్వాతి, వరలక్ష్మి, స్వరూప ఆఫీస్ సబ్ అర్డినేట్ లక్ష్మి, కంప్యూటర్ ఆపరేటర్ సీమా నికిత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. కాగా, మంథని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మహిళలకి వివిధ రకాల ఆటల పోటీలను గురువారం నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను పాఠశాల నిర్వాహకులు జాఫర్, సుదర్శన్‌రెడ్డిలు ప్రదానం చేశారు. పాఠశాల విద్యార్థులతో ఫుడ్ ఫెస్ట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ : సుల్తానాబాద్‌లోని శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాలలో ముందస్తు మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీవాణి విద్యాసంస్థల ఛైర్మన్ లయన్ డాక్టర్ రేకులపల్లి విజయ హాజరై మాట్లాడారు. అనంతరం అధ్యాపక, అధ్యాపకేతర మహిళలను, రేకులపల్లి విజయను అధ్యాపకులు సన్మానించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలసాని శ్రీనివాస్, రజిత అనిత, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

ఎలిగేడు : సుల్తాన్‌పూర్‌లో ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు అప్పిడి సంతోష్‌రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మండల విద్యాధికారి వి.కవిత, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు నరేంద్రచారి హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు సంధ్య, రమ, పద్మ, స్రవంతి, బాలకృష్ణ, అరుణ, విద్యార్థుల మాతృమూర్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న మహిళలను ఘనంగా సన్మానించారు.

ఓదెల : అంతర్జాతీయ మహిళ దినోత్సవంలో భాగంగా గురువారం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు సమక్షంలో గిరిజన తండాలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అలాగే ఇందుర్తి, మడక, ఓదెల, మల్లికార్జున్‌నగర్‌లోని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయురాళ్లు, ఉపాధ్యాయురాళ్లను సన్మానించారు.

పెద్దపల్లి కల్చరల్: మహిళా దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి హాజరయ్యారు. మున్సిపల్‌కౌన్సిల్ తరఫున నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఛైర్‌పర్సన్ కమిషనర్, కౌన్సిలర్లు బహుమతులు అందజేశారు. గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో డిస్ట్రిక్ లీగల్ సెల్ అథారిటీ హేమంత్ పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్ : మహిళా దినోత్సవం సందర్భంగా కునారం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట మహిళలను ఎంపీడీవో రాంమోహనచారి సన్మానించారు. ఎంపీటీసీ కొల్లూరి రమాదేవి, కార్యదర్శి శైలజ, అంగన్‌వాడీ టీచర్లు చంద్రకళ, స్వరూప, వసంతతో పాటు ఆశ వర్కర్లను సన్మానించారు.


బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ మమతారెడ్డి

రామగుండం అభివృద్ధే ముఖ్యం..

- మేయర్ బంగి అనీల్ కుమార్

గోదావరిఖని, మార్చి 7: గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రామగుండానికి నిధులు రాలేదని, కార్పొరేషన్ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు, ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ సహకారంతో అభివృద్ధి పథంలో నడిపిస్తామని మేయర్ బంగి అనీల్‌కుమార్ అన్నారు. గురువారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేషన్ నిధులు లేక ఉద్యోగులకు, కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్పొరేషన్‌కు గత నాలుగు సంవత్సరాల నుంచి ఒక్క రూపాయి నిధి కూడా సక్రమంగా రాలేదని, పట్టణ ప్రగతి నిధుల కింద రూ.80లక్షల నుంచి రూ.90లక్షలు ఇచ్చారని, రానురాను ఆ నిధులు రూ.40లక్షలకు పడిపోయాయన్నారు. గతంలో 14ఆర్థిక సంఘం నిధులు నేరుగా కార్పొరేషన్‌కే వచ్చేవని, కానీ అలా కాకుండా అవి రాష్ట్ర ప్రభుత్వానికి వెళ్లడంతో అక్కడినుంచి రావాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. 2018-19లో కార్పొరేషన్‌కు రూ.100కోట్ల నిధులు ఇస్తామని రూ.50కోట్లు కూడా రాలేదని, దీంతో కాంట్రాక్టర్లు పనిచేయమని చేతులెత్తేశారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కార్పొరేషన్ అభివృద్ధి జరుగాలంటే కష్టమని, ఫైనాన్షియల్‌గా డెవలప్ అయితేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. తమను కాంగ్రెస్‌లో చేర్చుకున్న మంత్రి శ్రీధర్‌బాబుకు, ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌కు, ప్రభుత్వ సలహాదారు హరార వేణుగోపాల్‌రావుకు కృతజ్ఞులు తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బొంతల రాజేష్, కార్పొరేటర్లు దాతు శ్రీనివాస్, సాగంటి శంకర్, దొంత శ్రీనివాస్, నీల పద్మగణేష్, కాంగ్రెస్ నాయకులు తిప్పారపు శ్రీనివాస్,గంగ శ్రీనివాస్,కుంట సాయి, పొన్నం లక్ష్మణ్, కల్వల సంజీవ్, గణముక్కుల తిరుపతి, బొమ్మక రాజేష్, గడ్డం శేఖర్ పాల్గొన్నారు.

మున్సిపల్ జంక్షన్ విస్తరణ షురూ

కోల్‌సిటీ, మార్చి 7: నిత్యం ట్రాఫిక్ సమస్యగా మారిన గోదావరిఖని మున్సిపల్ జంక్షన్ విస్తరణ పనులను నగరపాలక సంస్థ చేపట్టింది. మున్సిపల్ జంక్షన్ వద్ద ఆర్టీసీ డిపో వైపు ఉన్న హోర్డింగ్‌లను గురువారం సాయంత్రం తొలగించారు. కార్పొరేషన్ కమిషనర్ శ్రీకాంత్, టౌన్‌ప్లానింగ్ సిబ్బంది దగ్గరుండి తొలగింపు పనులను పర్యవేక్షించారు. రాజీవ్ రహదారి సర్వీస్ రోడ్డు నిర్మాణంతో పాటు జంక్షన్ విశాలంగా లేకపోవడం వల్ల భారీ వాహనాలు యూటర్న్ చేసుకునే పరిస్థితి లేదు. జంక్షన్‌ను విస్తరిస్తే రాజీవ్ రహదారిపై ట్రాఫిక్ సమస్యలు తొలగిపోనున్నాయి.

మహిళా సాధికారతపై అవగాహన

కాల్వశ్రీరాంపూర్, మార్చి 7: మహిళా సాధికారతపై మండలంలోని మల్యాల గ్రామ పరిధిలో మోడల్ స్కూల్‌లో గురువారం సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ ఓంకార్‌యాదవ్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

ట్రినిటీ ప్రైమరీ పాఠశాలలో వార్షికోత్సవం

పెద్దపల్లి కల్చరల్, మార్చి 7:జిల్లా కేంద్రంలోని ట్రినిటీ ప్రైమరీపాఠశాలలో బ్లిస్ 2024 పేరిట జరిగిన పాఠశాల వార్షికోత్సవం అలరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యాసంస్థల ఛైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.మూడు దశాబ్దాలకు పైగా ట్రినిటీ విద్యాసంస్థలు విద్యార్థుల్లో ఉత్తేజాన్ని నింపుతూ వాళ్ళ జీవితాలకు వెలుగులు అందిస్తూ ప్రపంచ ఎల్లలను దాటే విధంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ డిఎస్ కుమార్‌తో పాటు పలువురు అధ్యాపకులు పోషకులు పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.



మహిళా దినోత్సవం సందర్భంగా ఆటలపోటీలు


ఆటల పోటీలను ప్రారంభిసున్న రవీందర్‌రెడ్డి

రామగిరి, మార్చి 7: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఆర్జీ-3, ఏపీఏ డివిజన్‌లలో మహిళాలకు ఆటల పోటీలను నిర్వహించారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సీఈఆర్ క్లబ్‌లో ఏర్పాటు చేపట్టిన వివిధ ఆటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ నెల 11న కమ్యూనిటీ హాల్‌లో జరిగిన వేడుకల్లో విజేతలకు బహుమతులను ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆర్జీ-2లో..

య్తెటింక్లయిన్‌కాలనీ, మార్చి 7: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్జీ-2 ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలను నిర్వహించనున్నట్టు ఏరియా అధికార ప్రతినిధి రాజేంద్రప్రసాద్ ప్రకటనలో పేర్కొన్నారు. 9వతేదీ సాయంత్రం 4గంటలకు జీఎం ఆఫీస్‌లో ఏరియా పరిధిలోని మహిళా ఉద్యోగినిలకు, 11వ తేదీ ఉదయం 10 గంటలకు సీఈఆర్ క్లబ్‌లో సేవా మహిళలు, సింగరేణి ఉద్యోగుల కుటుంబాలకు చెందిన మహిళలకు, 12న ఎన్‌సీఓఏ క్లబ్‌లో క్లబ్ సభ్యులకు ఆటల పోటీలను నిర్వహించనున్నట్టు రాజేంద్రప్రసాద్ తెలిపారు.

ఓసీపీ-3లో సమస్యలను పరిష్కరించండి : ఐఎన్‌టీయూసీ


వినతిపత్రం ఇస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు

య్తెటింక్లయిన్‌కాలనీ, మార్చి 7: ఓసీపీ-3 ప్రాజెక్టులో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం ఐఎన్‌టీయూసీ నాయకులు మేనేజర్ రమేష్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. 100 టన్నుల డంపర్ పార్కింగ్ యార్డు విస్తరించి, రోడ్డు డివైడర్ ఏర్పాటు చేయడం, వాటర్ పాయింట్, టాయిలెట్లు నిర్మించాలని కోరారు. డంపర్లకు రేడియంతో నంబర్లు వేయాలని, డంపర్ క్యాబిన్ల క్లీనింగ్ కోసం పార్కింగ్ యార్డులో వాక్యూమ్ క్లీనర్ ఏర్పాటు చేయాలని కోరారు. పీఓ, మేనేజర్ కార్యాలయ సిబ్బంది వాహనా పార్కింగ్ కోసం షెడ్‌లు, లంచ్ రూం నిర్మించాలని మేనేజర్‌ని కోరారు. ఈపీ ఆపరేటర్లకు పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లను బ్యాక్ డేట్‌ను పరిగణలోకి తీసుకుని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎండాకాలన్ని దృష్టిలో ఉంచుకుని వాటర్ ట్యాంకర్ల కోసం కోల్‌బెంచ్‌లో వాటర్ ఫిల్లింగ్ పాయింట్ ఏర్పాటు చేయాలని, కృషి భవన్ క్యాంటీన్‌ను విస్తరించాలని, వేసవిని దృష్టిలో ఉంచుకుని తగిన ఏర్పాట్లు చేయాలని, ప్రాజెక్టుకు వచ్చే రోడ్డును విస్తరించాలని, సీఎంపీఎఫ్ లోన్‌కు తరఖాస్తు చేసుకున్న వారికి త్వరితగతిన లోన్ ఇప్పించాలని మేనేజర్‌ను ఐఎన్‌టీయూసీ బృందం కోరింది. ఫేజ్-2లో మ్యాన్ పవర్‌ను పెంచాలని, పవర్ సిస్టంలో యాక్టింగ్ చేస్తున్న జనరల్ మజ్దూర్‌లక హెల్పర్లుగా ప్రమోషన్ ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఆర్జీ-2 వైస్‌ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణరెడ్డితో పాటు సంపత్‌రెడ్డి, ఆకుల రాజయ్య, సల్ల శ్రీనివాస్, ఓదేలు, ఉస్మాన్, ఇంద్రసేన, రమేష్‌రెడ్డి, లక్ష్మయ్య, వెంకన్న, రవిపటేల్, సత్యనారాయణ ఉన్నారు.

ఈపీ ఆపరేటర్స్ ప్రమోషన్ పాలసీ అమలుచేయాలి

రామగిరి, మార్చి 7: సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్‌లో ఈపీ ఆపరేటర్స్ ప్రమోషన్స్ పాలసీ అమలుపై గురువారం సీఐటీయు నాయకులు కొంరయ్య ఆధ్వర్యంలో ఎస్‌వోటూ జీఎం రఘుపతికి వినతిపత్రం అందజేశారు. అందులో ప్రధానంగా సీ, డీ గ్రేడ్ లో ఉన్న ఈపీ ఆపరేటర్లకు ఏ గ్రేడ్ మెషినరి నడపుతూ ఏగ్రేడ్ ఆక్టింగ్ తీసుకుంటున్నారని అన్నారు. సీ,బీ,ఏ గ్రేడ్స్ ప్రమోషన్స్ కోసం పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులు అయి ఉన్నప్పటికి వేకేన్సీ లేదని ప్రమోషన్స్ కల్పించడం లేదని వినతిలో పేర్కొన్నారు. మరో రెండు ప్రధాన అంశాలను వినతిలో చేర్చారు. ఈ కార్యక్రమంలో విజయకుమార్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, హైమాద్‌పాషా, నరేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ సెక్యూరిటీపై అవగాహన

య్తెటింక్లయిన్‌కాలనీ, మార్చి 7: సింగరేణి ఐటీ విభాగం ఆధ్వర్యంలో గురువారం ఆర్జీ-2 జీఎం కార్యాలయంలో జీఎం ఆఫీస్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా జీఎం సూర్యనారాయణ మాట్లాడారు. సైబర్ సెక్యూరిటీ, సైబర్ హైజీన్‌ల గురించి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా అవగాహన ఉండాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. అపరిచిత మెసేజ్‌లు, లింక్‌ల పట్ల అప్రమత్తంగా ఉడాలని సూచించారు. ఈసమావేశంలో పీఓ మధుసూదన్, ఎస్వోటూ జీఎం బచ్చ రవీందర్, అధికారులు నరసింహారావు, రాజేంద్రప్రసాద్, ధనుంజయ, మురళీకృష్ణ, వెంకటరామచంద్ర, బుక్యదేశాయి, అనిల్‌కుమార్, ఎస్ఎస్ఓ షరీఫ్ మహమ్మద్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

9 నుంచి గర్రెపల్లిలో వాలీబాల్ టోర్నమెంట్

సుల్తానాబాద్, మార్చి 7: ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లిలో నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, జాతీయస్థాయి వాలీబాల్ క్రీడాకారుడు కన్న రమేష్ తెలిపారు. ఈ నెల 9, 10వ తేదీల్లో గర్రెపల్లి జడ్పీ హైస్కూల్ మైదానంలో టోర్నమెంట్ జరుగుతుందన్నారు. వచ్చే టీమ్స్‌కు రెండు రోజుల పాటు ఉచిత వసతి, భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టోర్నమెంట్‌కు వచ్చే క్రీడాకారులు తమ వెంటనే ఆధార్ కార్డులు తీసుకొని రావాలని సూచించారు. విలేజ్ టూ విలేజ్ పద్ధతిలో ఆడించడం జరుగుతుందని, ఈ నెల 8వ తేదీ శుక్రవారం డ్రా తీస్తామని తెలిపారు.

ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేయాలి


వినతిపత్రం ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేసే వరకు పోరాటం చేస్తామని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం ఆయన పార్టీ నాయకులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఎల్ఆర్ఎస్ విషయంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరికి నిరసనగా అదనపు కలెక్టర్ అరుణశ్రీకి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల హామీలలో భాగంగా ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు ఎల్ఆర్ఎస్‌ని పూర్తిగా నయా పైసా ఖర్చు లేకుండా చేస్తామని బూటకపు వాగ్దానంతో ప్రజలను మభ్యపెట్టిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం 25 లక్షల కుటుంబాలకు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వెంట సుల్తానాబాద్ ఎంపీపీ బాలాజీ రావు, పెద్దపల్లి పట్టణ, మండల అధ్యక్షులు ఉప్పు రాజు కుమార్, మర్కు లక్ష్మన్, పార్టీ నాయకులు బండారి శ్రీనివాస్, వివేక్ స్వామి పటేల్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

పెద్దపల్లి రూరల్, మార్చి 7: అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలలో మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొని బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా విద్యార్థులు బహుమతులు అందుకున్నారు. అనంతరం వారిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అకౌంట్స్ ఆఫీసర్ పవన్ వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి రూరల్, మార్చి 7: గ్రామాల్లో ఈజీఎస్ ద్వారా చేపడుతున్న పనుల్లో ఉపాధి హామీ జాబ్‌కార్డులు ఉన్న ప్రతి ఒక్కరినీ సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని పెద్దపల్లి ఎంపీడీవో గున్నాల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఎంపీడీవో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని మూలసాల గ్రామంలో ఉపాధిహామీ పథకంలో మండల వ్యాప్తంగా ఉపాధి కూలీలు పాల్గొని పనులు చేసినందుకు పంచాయతీ కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసరాజును ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సుదర్శన్, ఈజీఎస్ జేఈ రాజయ్య, టిఏ వెంకటేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

కమాన్‌పూర్, మార్చి 7: రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి దోమ ఆదిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నాగారం గ్రామంలోని ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులకు ఎలాంటి కొరత లేదన్నారు. జిల్లాలో ఎమ్మార్పీకి మించి అధిక ధరలకు విక్రయించవద్దన్నారు. రైతులు యూరియా, పొటాస్ విధిగా వాడాలన్నారు. లావాదేవీలు, క్రయవిక్రయాల స్టాక్‌ను షాపుల యాజమానులు తప్పనిసరిగా పాటించాలన్నారు.

కేవీకే శాస్త్రీయ సలహామండలి సమావేశం

రామగిరి, మార్చి 7: మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం 12వ శాస్త్రీయ సలహామండలి సమావేశంలో గురువారం నిర్వహించారు. శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ విజయ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యతిథిలుగా డాక్టర్ ఎ.ఆర్. రెడ్డి, అటారిలు పాల్గొన్నారు. పలు అంశాలపై సమావేశంలో చర్చించారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేసిన టమాటో, ఉల్లి, కాలీఫ్లవర్ క్షేత్రాలను సందర్శించారు. అనంతరం డాక్టర్ శ్రీనివాస్ కృషి విజ్ఞానం కేంద్రం చేపడుతున్న కార్యక్రమాలను శాస్త్రవేత్తల బృందానికి వివరించారు. ఈ కార్యక్రమంలో కూనారం ప్రధాన శాస్త్రవేత్త శ్రీధర్, నాబార్డ్ ఏజీఎం జైప్రకాశ్, వ్యవసాయ మండల అధికారి భూక్యా మోహన్, కేవీకే ప్రిన్సిపాల్ శ్రీనివాస్, శాస్త్రవేత్తలు భాస్కర్‌రావు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళా నిర్వహణ

పెద్దపల్లి కల్చరల్ , మార్చి 7: నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లాలో రెండు రోజుల పాటు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల కోసం పెద్దపల్లికి చెందిన నిరుద్యోగులు 8148141515, 6300610339 రామగుండంకి చెందిన నిరుద్యోగులు 88867 11991, 7288921431 మంథనికి చెందిన నిరుద్యోగులు 9030047303, 9642 333668 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

రేపు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఆధ్వర్యంలో..

● కళ్యాణ్‌నగర్: నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఈ నెల 9న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఆధ్వ ర్యంలో మెగా జాబ్‌మేళా ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బొంతల రాజేష్, పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ కోరారు. గురువారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే ఈ జాబ్‌మేళాకు 65కుపైగా కంపెనీలు వస్తున్నాయని, 5వేల మందికిపైగా ఉద్యోగ అవకాశాలు కల్పించ నున్నట్టు చెప్పారు. 18-35ఏళ్ల యువతీయువకులు అర్హులని తెలిపారు. సమావేశంలో నాయకులు బొమ్మక రాజేష్, కళ్యాణి సింహాచలం, గడ్డం శేఖర్, మాలెం మధు, ఆడెపు రవి, శ్యాంసుం దరచారి పాల్గొన్నారు.

కొండయ్యగౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన చాడ

ఎలిగేడు, మార్చి 7: తెలంగాణ ఉద్యమ నాయకుడు, సీపీఐ మాజీ నాయకుడు, కల్లు గీత కార్మిక సంఘం నాయకుడు బుర్ర కొండయ్యగౌడ్ ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి పరామర్శించారు. గురువారం ఎలిగేడులో బుర్ర కొండయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్, నాయకులు బోయిని అశోక్, కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, కొడెం స్వామి, బూడిద సదాశివ ఉన్నారు.

నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్ల పథకం

● ఎమ్మెల్యే విజయరమణారావు


సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఓదెల, మార్చి 7: మండలంలోని లంబాడతండా, నాంసానిపల్లి, అబ్బిడిపల్లి, భీమరపల్లి, జీలకుంట, శానగొండ, మడక, గుంపుల, గూడెం గ్రామాల్లో రూ.60 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు గురువారం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు శంకుస్థాపన నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ రేణుకాదేవి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, తంగెళ్ల నరసింహరెడ్డి, రంగు మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు అంకం రమేష్, పడాల రాజు, పుప్పాల శంకర్, మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్, చీకట్ల మొండయ్య పాల్గొన్నారు.